



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఏప్రిల్ 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## భూమికి భూధార్

- ధరణి సమస్యలకు పరిష్కారంగానే భూభారతిని తెచ్చాం..
- నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- మద్దూర్(నారాయణపేటజిల్లా), నేలకొండపల్లి (ఖమ్మం), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్(ములుగుజిల్లా)లో అమలు జూన్ 2 నాటికి రాష్ట్వవ్యాప్తంగా అమలు చేస్తాం
- ప్రజల సూచనలమేరకు ఎప్పటికప్పుడు చట్టాన్ని సవరిస్తాం
- భూభారతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : తెలంగాణ ప్రాంతంలో పోరాటాలన్నీ భూమితో నే ముడిపడి ఉన్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 'జల్.. జంగిల్.. జమీన్' నినాదంతో కుమురంభీమ్ పోరాడితే.. భూమి కోసం, విముక్తి కోసం దొ డ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్ర భు త్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్‌ను సోమవారం శిల్పకళావేదికలో మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో భూభారతి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి భూస్వాముల నుంచి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిందని తెలిపా రు. సేకరించిన మిగులు భూములను ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో అధ్యయనం చేసి భూ చట్టాలను చేసిందని, కానీ గత పాలకులు ఉన్నపళంగా మంచి చట్టాన్ని రద్దు చేసి 'ధరణి' తీసుకొచ్చారని అన్నారు. అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాల రైతులకు అంకితం చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది– 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తుందని ఆనాడే చెప్పామని, చెప్పినట్లుగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. రైతుల సమస్యలకు భూభారతి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నానని

(మిగతా 2వ పేజీలో)



## బుల్డోజర్ల ప్రయోగంలో రేవంత్ సర్కారు బిజీ: ప్రధాని మోదీ

**ప్రధాని మోదీ ధ్వజం**

**తెలంగాణ ప్రభుత్వం అడవులపై బుల్డోజర్లు ప్రయోగిస్తోంది**

**జంతువులను ప్రమాదంలో పడేసేలా వ్యవహరిస్తోంది.. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిందన్న పీఎం**

**'తెలంగాణ ప్రభుత్వం ప్రకృతిని నాశనం చేసేలా, జంతువులను ప్రమాదంలో పడేసేలా వ్యవహరిస్తోంది. అడవుల్ని ధ్వంసం చేస్తోంది. వాటిపై బుల్డోజర్లు ప్రయోగిస్తోంది..'**

**-ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ: తెలంగాణలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. హామీలను పక్కన పెట్టి బుల్డోజర్లను ప్రయోగించడంలో రేవంత్ సర్కార్ నిమగ్నమైందని ధ్వజమెత్తారు. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు నమ్మక ద్రోహానికి గురవుతున్నారని విమర్శించారు. తాము అభివృద్ధి ఎజెండాతో ముందుకెళుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. హరియాణాలోని హిసార్‌లో 'మహారాజ అగ్రసేన్ ఇంటర్నేషనల్' విమానాశ్రయాన్ని ప్రధాని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తెలంగాణలో ఇటీవల వివాదం రేకెత్తిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ప్రస్తావించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వాల విశ్వాస ఘాతుకం

హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తాము పూర్తిగా అమలు చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లలో అక్కడి ప్రభుత్వాలు విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తెలంగాణ ప్రభుత్వం ప్రకృతిని నాశనం చేసేలా, జంతువులను ప్రమాదంలో పడేసేలా వ్యవహరిస్తోంది. అడవుల్ని

(మిగతా 2వ పేజీలో)

## తలనొప్పిగా పదవుల పంచాయితీ!



మంచిర్యాల: మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలో తనకు మంత్రి పదవి రాకపోతే సహించేదే లేదని తేల్చిచెప్పారు. పదేళ్ల పాటు పార్టీని కాపాడుకుంటే ఇదేనా తమకిచ్చే గౌరవం అంటూ అధిష్టానాన్ని ప్రశ్నించారు. వేరే పార్టీలు తిరిగొచ్చిన వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చి, పార్టీలో ఉండి పార్టీని కాపాడుకున్న తమలాంటి వాళ్లకు పదవులు ఇవ్వకపోతే మాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. ఇంద్రవెల్లి సభతో పార్టీకి ఊపిరిపోశానని ఆయన చెప్పుకొచ్చారు.

### వేరే పార్టీలు తిరిగొచ్చిన వాళ్లంటే..!

వేరే పార్టీలు తిరిగొచ్చిన వాళ్లకి మంత్రి పదవులు ఇస్తారా అని ప్రేమ్ సాగర్ రావు ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యాఖ్యలు రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశించే చేసినవే అంటూ

(మిగతా 2వ పేజీలో)



## కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములే: తెలంగాణ సర్కార్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సియూ)లోని కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్‌స్టాండులు, తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు ప్రభుత్వం సోదాహరణగా వెల్లడించింది. సుమారు 20 ఏళ్లకు పైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు మొలిచి, అటవీ ప్రాంతంగా మారిందని సదరు అఫిడవిట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి సీనియర్ న్యాయవాదలతో చర్చించి ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో

(మిగతా 2వ పేజీలో)



## సామాన్యుడికీ అర్థమయ్యేలా భూభారతి

### ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారీ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### జూన్ 2 నాటికి సమగ్ర చట్టం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: సామాన్యుడికి సైతం అర్థమయ్యే విధంగా ఎలాంటి మతలబు, ఇబ్బంది లేకుండా తయారు చేసిందే భూ భారతి 2025 చట్టం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శిల్ప కళావేదికలో జరిగిన భూభారతి ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భూమితో పెన వేసుకున్న ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు ధరణి చట్టం తెచ్చారని భట్టి విమర్శించారు. ధరణి రైతుల పాలిట శాపంగా మారిందని, కొంతమంది పెత్తందారుల కాళ్ల వద్ద రైతుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా ఉందని.. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో ఎంత మొత్తుకున్నా గత ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



**స్వామ్యుడు. సేవతత్పరుడు కన్నా నేలకు కొండంత అండగా**



# (ఈ ఎల్ వి) భాస్కర్ ఫౌండేషన్ అధినేత సేవలు!

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అనేక సేవలు కొనసాగిస్తున్న డాక్టర్ భాస్కర్.**

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి డాక్టర్ భాస్కర్ పై ప్రత్యేక కథనం!**

చండూరు మండలం తేరేటిపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా (ఈఎల్వి )భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా డాక్టర్ భాస్కర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి. ఘనంగా నివాళులు అర్పించారు, రాష్ట్ర ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఆదర్శ రాజ్యాం గాన్ని రూపొందించిన ఘన రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారతదేశంలో రాజ్యాంగ ఫలాలు దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.

బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత సేవలు స్కూల్లో స్వీపర్ గా పనిచేస్తున్న కిన్నెర భూలక్ష్మి కి తన కూతురు వివాహానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం తెరట్పల్లి గ్రామ గ్రంథాలయాన్ని పరీక్ష సమయంలో అవసరం పడే పుస్తకాలు, కంప్యూటర్లు అందించి,డిజిటల్ గ్రంథాలయంగా ఏర్పాటు చేస్తానని హామీ మునుగోడు నియోజకవర్గంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అనేక సేవలు మునుగోడు నియోజకవర్గం లో రాజ్యాంగ రూపకర్త ప్రపంచ మేధావి,ఆదర్శ రాజ్యాంగాన్ని రూపొందించిన ఘన రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 9 విగ్రహాలను మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో ఏర్పాటు చేసి అంబేద్కర్ చేసిన సేవలు రేపటి తరానికి కూడా తెలవాలని, గ్రామంలో లేవగానే అంబేద్కర్ ను చూసి విద్యార్థులు ఆదర్శంగా వారిని తీసుకునేలా బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఈ అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు డాక్టర్ భాస్కర్ చదువుకునే బలమైన కోరిక ఉంటే పేదరికం అడ్డురాదు.. పేదోడి తలరాత మార్చేది కేవలం విద్య ఒక్కటే అనే నినాదంతో

తేరేటిపల్లి గ్రామంలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవ డానికి ఉన్నత వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి అత్యుత్తమైనది పుస్తక పఠనం ఆ పుస్తకాల ఆలయమైన గ్రంథాలయాన్ని తన సొంత గ్రామంలో ప్రభుత్వ భూమిలో సొంత ఖర్చులతో గ్రంథాలయ భవనం నిర్మించి సరస్వతి పుత్రుడుగా నిలిచాడు.

### నిరుపేద విద్యార్థులకు అండగా వారి ఉన్నత విద్య లక్ష్యంగా ఈ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ సేవలు

ఒక కుటుంబంలో తల్లి గాని తండ్రి గాని చనిపోతే వారి పిల్లల విద్య కు దూరమవుతారని, ఒక కుటుంబంలో ఒకరు ఉన్నత విద్యావంతులైతే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని నమ్మిన డాక్టర్ భాస్కర్ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు చదువులకు స్టడీ మెటీరియల్స్ అందిస్తూ అన్ని విధాల విద్యార్థులకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యావేత్తగా నిలిచాడు.

### మునుగోడు నియోజకవర్గం అపర భగీరథుడు ఈ ఎల్ వి ఫౌండేషన్ అధినేత డాక్టర్ భాస్కర్

మునుగోడు నియోజకవర్గం లో చాలా గ్రామాల్లో త్రాగు నీరుకి ఇబ్బంది పడుతున్న గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి ప్రజల గొంతు తడిపిన అపర భగీరథుడు ఈ ఎన్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ భాస్కర్

### పుట్టిన గ్రామానికి సేవ చేయడం దైవ సేవతో సమానంగా తేరేటిపల్లి దత్తత తీసుకున్న శ్రీమంతుడు డాక్టర్ భాస్కర్ శివ

స్వగ్రామం తెరటీపల్లి గ్రామాన్ని అభివృద్ధి చెందాలని, అభివృద్ధి లక్ష్యాలను సాధించి సామాజిక ఆర్థిక అభివృద్ధిని పెంపొందించొచ్చని, తన స్వగ్రామం అభివృద్ధిలో కి జిల్లాకు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని తన సొంత గ్రామాన్ని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ భాస్కర్ తేరేటిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నానని ప్రకటించారు తనతో పలువురు గ్రామ పెద్దలు, పలు రాజకీయ నాయకులు, పలువురు అభినందిస్తున్నారు

ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత సేవలు మునుముందు మరెన్నో సేవ కార్యక్రమాలతో ముందుకు వెళుతూ మునుగోడు నియోజకవర్గం ప్రజలకు ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.....

**- వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**గొల్లూరి గణేష్ సాగర్**







## భావితరాలకు ఆదర్శప్రాయుడు: డా.బి.ఆర్ అంబేద్కర్

కల్వకుర్తి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:– నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు హాజరయ్యారు. సభను ఉద్దేశించి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ..అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి ఆదర్శప్రాయుడు అని అభివర్ణించారు. నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. అంబేద్కర్ పార్లమెంటుకు రావద్దు అనే ఉద్దేశంతో నెహ్రూ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించలేదని తమ కుటుంబాలకు భారతరత్న అవార్డు తమకు తామే తీసుకున్నారని అంబేద్కర్ కి మాత్రం ఇవ్వలేదని చివరకు పార్లమెంటులో అంబేద్కర్ ఫోటో కూడా లేకుండా చేశారని అటల్ బిహారీ వాచ్ పై ప్రధానిగా ఉన్నప్పుడు అంబేద్కర్ ఫోటోను పెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంస్కరణలకు అధ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వలిగొండ రోడ్డులో ఉన్న విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొడం జరిగింది.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, ఆది జాంబవంతు సంఘం కమిటీ సభ్యులు బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, బోదల బిక్షపతి,ఆరుట్ల యాదయ్య,ఉదరి యాదయ్య,బోయ రామచంద్రం,అల్మాస్పేట కృష్ణయ్య, మేడి యాదయ్య, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, పస్తం శంకరయ్య, ఉదరి నర్సింహా, దొనకొండ కృష్ణ,పస్తం గంగరాములు,చింతల రామలింగం, బోదుల రామచంద్రం,ఆరుట్ల నరసింహ, ఆరుట్ల లింగస్వామి,పురు శంకర్, ఉదరి నరేష్,ఉదరి వెంకటేష్,ఉదరి గణేష్,ఆరుట్ల శశి కిరణ్, ఉదరి రాకేష్, బోదుల గణేష్, ఆరుట్ల విగ్నేష్,బోదుల లింగస్వామి, అంబేద్కర్ వాదులు, తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జయంతి వేడుకలను మరిచిన రాళ్ల జనగాం గ్రామపంచాయతీ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ళ జనగామ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జరపకుండా ఉండటం బాధాకరణమని వాపోతున్నారు. స్వేచ్ఛ వాయువులో నేడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శికి స్వేచ్ఛ నిచ్చిన వ్యక్తి అంబేద్కర్ అలాంటి పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయతీని గాలికొదిలేసినట్టుగా మారింది. రాష్ట్రమంతా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుతుంటే ఈ గ్రామంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పరిస్థితి నెలకొంది.రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కి అవమానం చేయడం సరైనది కాదని ప్రజల్లో మాటలు వినిపిస్తున్నాయి తక్షణమే సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 14 : అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో తహసిల్ చౌరస్తా వద్ద డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని, కేక్ కట్ చేసి, ప్రసంగించారు. అదేవిధంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అందరూ పాటుపడాలని, ఆ మహానేత కన్న భారతావని కోసం కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను



అంతం చేయడానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పి దుర్శేటి రఘు చందర్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘసభ్యులు, నాయకులు, అధికారులు, ప్రజలు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీనియర్ నాయకులు సాయిబాబా

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ శాంతినగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులూరి సాయిబాబా పాల్గొన్నారు. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. మహేందర్, ప్రధాన కార్యదర్శి గడ్డం గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఏ.ఆర్ యాదగిరి, సి. సత్యనారాయణ, ఎస్ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ రావు, ఆర్. సురేందర్, బి. మధు, సంయుక్త కార్యదర్శులుగా బి.ఎమ్. ప్రభాకర్, బి. కృష్ణకుమార్, పి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జి. శ్రీహరి, ఎస్. మురళి కృష్ణ, ఏ. ఆర్ శంకర్,జి. ప్రదీప్ కుమార్ టి కిరణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు

మిర్యాలగూడ , ఏప్రిల్ 14:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల కోసం చేసిన రాజ్యాంగ భద్రతను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు పి.రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, ఇనాయత్ అహ్మద్ ఖాన్, కరాలపాటి ఓంప్రకాష్, నరేందర్ లు పాల్గొన్నారు.



## బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ నుంచి బషీర్ బాగ్ వరకు బైక్ ర్యాలీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14 ...బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి బాబు జగ్జీవన్ రావు విగ్రహం బషీర్బాగ్ వరకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన షూట్లు బూట్లు జై భీమ్ ర్యాలీకి సంఘీభావంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని బహుజన సమతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతమల్ల శోభన్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. బిఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ చెవుల కిషన్, బి ఎస్ ఎఫ్ ఓ యు నాయకులు వరప్రసాద్, ఉదయ్, రహీం, సైదులు, రాజు నాయక్,బ్రహ్మేందర్, పోతుగంటి భరత్, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు.

కోరుట్ల (వార్త మిర్రర్) ఏప్రిల్ 14

కోరుట్ల పట్టణ జనసేన నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొద్నాల రామారావు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒక ప్రముఖ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడిగ మరియు బహుముఖ ప్రజ్ఞాశీలిగా ఎదిగి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజాస్వామ్య చట్టాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించరాని ఇంకా ఆయనకి భారత ప్రభుత్వం భారతరత్న తో సత్కరించడం చాలా సంతోషకరం అని ఇకపై సమాజం ఆయన చూపిన బాటలో ముందుకెళ్లి దేశ అభ్యున్నతి జరగాలని తెలియజేశారు. అలానే యువ నాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ తన జీవితాంతం కుల ఆధారిత వివక్షను అంతం చేయడానికి కృషి చేశారని, పేద అణగారిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అలాగే భావి భారత నిర్మాణానికి డాక్టర్ అంబేద్కర్ సూచనలు అవలంబించాలని నేటి యువత మరియు విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు విజయ్, అనిల్, రంజిత్,శశి, సురేష్, ప్రశాంత్ సంపత్,జగదీశ్, సురేష్,కరుణాకర్ లు పాల్గొన్నారు



## సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఏర్పడిన సంస్థ.

### శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్.

కోరుట్ల( వార్త మిర్రర్) ఏప్రిల్ 14.శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో భోగ రవికుమార్ రాష్ట్ర అధ్యక్షులు నిర్వహించిన సమావేశంలో శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్,సేవా కార్యక్రమంలో గురించి మాట్లాడుతూ, అన్నార్తులకు అన్నప్రసాద వితరణ, చలికాలంలో బహిరంగ ప్రదేశాలలో నిద్రించే వారికి దుప్పట్లు, పంపిణీ సమాజంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించి, ప్రముఖ వైద్యులతో రోగులకు ఉచిత వైద్య సేవలను అందిస్తూ ఉచిత మందులను పంపిణీ చేయడం, నిరుపేద కుటుంబంలోని పిల్లలకు చదువుపై అవగాహన కల్పిస్తూ, వివిధ ప్రదేశాలలో గోశాలకు తగిన విధంగా తగిన విధంగా అవసరాలను తీర్చడం, ఇట్టి సేవా సంస్థకు అకర్షితులై, ఈ రోజున జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ ముక్క దామోదర్ ఆధ్వర్యంలో శ్రీ గుండేటి లక్ష్మీరాజం, సాంబార్ మహేష్,ఏదేళ్ల రాజారామ్, శ్రీమతి ఏగుర్ల భాగ్యలక్ష్మి శుభాభినందనలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు భోగ రవికుమార్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ముక్క దామోదర్, ఉపాధ్యక్షులు సంపేట మల్లయ్య, కార్యదర్శి మహేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ అద్వాల ప్రభాకర్, నియోజకవర్గ ప్రతినిధి ఆడెపు నరేష్, కార్యక్రమం లో ముందుండి నడిపిస్తున్న డాక్టర్ బాదం రాజేందర్ కు నమస్సుమాంజలి.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 ... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం బాలాపూర్ బాబు జగజీవన్ యువజన సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాలాపూర్ ఎక్స్ రోడ్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి బాలాపూర్ సిఐ ఎం సుధాకర్ ఎస్సై ప్రసాద్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కుల సంఘాల నాయకులు తరలివచ్చి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మస్కూరి సుధాకర్ మస్కూరు శ్రీశైలం బాలాపూర్ మండల అధ్యక్షులు పుట్టగల రాము ప్రధాన కార్యదర్శి తోట్ల శ్రీను డీకే నరసింహ ఉపాధ్యక్షులు చింతల చిన్న అధికార ప్రతినిధి వంక ఉపేందర్ వీర్లపల్లి కిష్టయ్య జనార్ధన్ ముచ్చర్ల ఆనంద్ వెంకటేష్ మహిళా నాయకురాలు జై ఇంద్ర తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా అర్బన్ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ -బోడ వెంకటరమణ గౌడ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్, బోడ వెంకటరమణ గౌడ్, ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేస్తున్న సీనియర్ నాయకులకు, పార్టీ పదవులు కట్టబెట్టాలని తెలిపారు, గతంలో భారతీయ జనతా పార్టీకి గెలుపుకు కృషి చేస్తున్న సీనియర్ నాయకులను గుర్తించి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం ఖాయమని అన్నారు. గావ్ చలో, బస్తి చెలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో చెరుకు జంగయ్య గౌడ్, చంద్రమౌళి గౌడ్, కృష్ణ గౌడ్, వేణు గౌడ్, నగేష్, నాయకులు పాల్గొన్నారు

## బతుక నేర్చిన బడిపంతులుగా కాకుండా బతుకు నేర్పిన పంతులుగా ప్రసిద్ధికెక్కాడు

నల్ల శంకర్ సార్ కు దక్కిన అరుదైన గౌరవం.

ఘనంగా పదవి విరమణ పండుగ



కోరుట్ల( వార్త మిర్రర్) ఏప్రిల్ 14.జగిత్యాల జిల్లా సంగెం గ్రామంలో నల్ల శంకర్ సారు పదవీ విరమణను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 1983 నుంచి 1991 వరకు సంగెం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మనోహర్ సారు సభ ప్రాతినిధ్యం వహించి గురువు యొక్క స్థానం ప్రపంచంలో అన్నిటికంటే గొప్పగా వర్ణించడం ఆహ్వానితులకు ఆనందం కలిగించింది. సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ తమ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, శంకర్ సార్ దంపతులకు పాదాభివందనం చేసు సారు చేసిన విద్యా సేవలను కొనియాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి గంగుల నరేషం మాట్లాడుతూ నల్ల శంకర్ సారు అంకిత భావంతో విద్యను విద్యార్థులకు అందించారని అన్నారు. సాధారణ ఉపాధ్యాయులుగా కాకుండా, విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధలతో బోధన చేయడం, వెనకబడిన విద్యార్థులకు అదనపు బాధ్యతగా విద్యాబోధన చేయడం గొప్ప విషయమని శంకర్ ను కొనియాడారు. అనంతరం నల్ల శంకర్ మాట్లాడుతూ, నా గురువు నేర్పిన క్రమ శిక్షణతోనే నేను నా విద్య సేవలను నా విద్యార్థులకు అందించాను అని తెలిపారు. నా విద్యా బోధన పద్ధతే నన్ను ఈ సుదీర్ఘ ప్రయాణంలో అరుదైన గౌరవం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ గ్రామంలోని సంఘమేశ్వరుడే నన్ను ఇప్పటిదాక నన్ను నడిపించి నా పదవీ విరమణ, ఈ గ్రామంలోని ముగియడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామస్తులందరూ కలసి శంకర్ సార్ ను గజ మాలతో సత్కరించి, 42 సంవత్సరాల క్రితం సారు చేసిన సేవలను స్మరించుకొని గుర్తు చేసుకున్నారు. మధ్య కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన హాజరైన అందరికీ ఆనందదాయకమైంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వనతడుపుల రమేష్, నడిగట్ల రమేష్, సుధవేణి భూమయ్య, పోతుకూరి మోహన్ రెడ్డి, రవికుమార్, పోతుగంటి లక్ష్మీనారాయణ, నల్ల రాజయ్య, నల్ల సాయికుమార్, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రవి కుమార్ యాదవ్ చే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివి జన్ పరిధిలోని ఓంకార్ నగర్ కాలనీలో ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆధ్వర్యంలో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివేముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్, కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు



,జి.హనుమంతు, శేఖర్ దాసు, మరియు బేడ బుడగ జంగం జన సంఘం నాయకులుకప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న సత్యం గౌడ్ కు గౌరవ డాక్టరేట్

### గౌరవ డాక్టరేట్ పొందిన సత్యం గౌడ్ ను సన్మానించిన - స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

ఎల్ బి నగర్ సుప్రజ హాస్పిటల్ నిర్వాహకులు, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తొడుపు నూరి సత్యం గౌడ్ కు గౌరవ డాక్టరేట్ లభించడంతో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కుల వృత్తిదారులకు రెండు సంవత్సరాల్లో 66 మందికి పైగా ఉచిత వైద్యాన్ని అందిస్తూ, సుమారుగా ఆర్థిక సహాయంగా రెండు కోట్ల రూపాయలు అందించి, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నేడు గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు అన్నారు, గౌడ సామాజిక వర్గం కోసం, గీతా కార్మికుల కోసం తన సేవలు ఇలాగే కొనసాగాలని మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




## ఆదర్శ రాజ్యాంగాన్ని రూపొందించిన ఘన రాజనీతిజ్ఞుడు- డా, బి.ఆర్ అంబేద్కర్

### చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి మాట్లాడుతూ భారతదేశం రాజ్యాంగ నిర్మాత, భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగపలాలు దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది అని కోరారు. అంబేద్కర్ అందరూ వాడని కొందరి వాడిగా చూడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు తడక మోహన్, తాడూరి పరమేష్,ఎనమల్లె నాగరాజు, కానుగు వెంకటయ్య, చామట్ల జంగయ్య, రాఘవేంద్ర, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అన్నారు- బి.ఆర్ అంబేద్కర్

### తాజ్ పూర్ లో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన-డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి విచ్చేసిన తాజ్ పూర్ గ్రామ ప్రజలకు పండ్లను అందజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయవేత్తగా, ఆర్థికవేత్తగా సామాజిక సంఘసంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా చరిత్ర ఉన్నంతకాలం ఆయన పేరు పదిలంగా ఉంటుంది అన్నారు. “నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు.”జీవించేందుకు మాత్రమే మనిషి తినాలి సమాజ సంక్షేమానికే జీవించాలి అని ఇంత గొప్ప సందేశం అంబేద్కర్ మాత్రమే ఇచ్చారు అని ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, మాజీ సర్పంచ్ బొమ్మలకు సురేష్,బి ఆర్ ఎస్నాయకులు, తాజ్పూర్ గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సమాజానికి అంబేద్కర్ ఒక శక్తి జయంతి వేడుకల్లో జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 14:- (వార్త మిర్రర్)

సమాజానికి అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని శక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అంబేద్కర్ ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. అనేక కష్టాలు, అవమానాలు ఎదుర్కొని తమ జాతి అభ్యున్నతితోపాటు పేద ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని గుర్తు చేశారు. జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం కాదని ఆయన చూపిన మార్గాన్ని పాలకులు అవలంబించినప్పుడే నిజమైన నివాళ్ళు అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగంలోని సంక్షేమ పథకం ఫలాలు పేదలకు అందుతున్నాయని చెప్పారు. ప్రపంచానికి బుద్ధిజం, మార్క్సిజం, అంబేద్కరిజం మాత్రమే అవసరమని చెప్పారు. వీరి దారినే పేద ప్రజలకు నిజమైన న్యాయం అందుతుందని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదే పద్మ, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి జిల్లా నాయకులు రవి నాయక్, పోలేబొయిన వరలక్ష్మి, ఆయూబ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, మాధవ్ రెడ్డి, నాయకులు దేశిరం నాయక్, పిల్లుట్ల సైదులు, రాంచంద్రు, పాపిరెడ్డి, అరుణ, పులమ్మా, కరిమున్నిసా బేగం, శ్రీను, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## చందానగర్ నూతన సీఐ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్.

చందానగర్ వార్త మిర్రర్ : చందానగర్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించినటువంటి సుంకరి విజయ్ ని సోమవారం రోజున పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మాదాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి

మాదాపూర్ వార్త మిర్రర్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం రోజు మాదాపూర్ జి.హెచ్.ఎం.సి వార్డ్ ఆఫీసులో సయ్యద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫోటోకి పూలమాలవేసి అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ , జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఐ.ఎన్.టి.యు.సి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆదిల్ శరీఫ్ .ఆంధ్రప్రభ పత్రిక ఇంఛార్జ్ , హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ లతో పాటు ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మాల మహానాడు ప్రెసిడెంట్ మీసం లవ కుమార్ మరియు శ్రీనివాస్ రెడ్డి సంతోష విజయ్ అంకయ్య.తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం - బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం ఊర్కొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది.అదే విధంగా రేవల్లి, గుడిగాని పల్లి, గ్రామాలలో పర్యటించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నేటి యువతకి ఆదర్శగా తీసుకొని కొనసాగించాలని గొడవ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి ఆదర్శప్రాయుడిగా నిలిచిన వ్యక్తి అని అంబేద్కర్ ని కొనియాడాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ లక్ష్మారెడ్డిమండల అధ్యక్షులు కే రాజేంద్ర గౌడ్,జిల్లా జనరల్ సెక్రెటరీ పరశురామ్,బ్రహ్మచారి, లక్ష్మణ్ కుమార్ గౌడ్,సందీప్ కుమార్, కుమ్మ శ్రీను,మల్లేష్, ఆంజనేయులు, కిట్టు గోపి,శివ, తదితరులు పాల్గొన్నారు.



## జీడిపల్లి లో డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు - మాజీ ఉపసర్పంచ్ ఖాజా

కల్వకుర్తి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-భారతరత్న నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ ఖాజా మాట్లాడుతూ దేశ యువతకి అంబేద్కర్ ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి నవ యుగానికి ఆదర్శప్రాయుడని తమ కీర్తిని కొనియాడాడు. రాజ్యాంగం నిర్మాణంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లాలయ్య గౌడ్, కృష్ణారెడ్డి, శివ, శంకర్, బందిగయ్య, పోచయ్య, దేవయ్య, శంకర్, శేఖర్, పర్వతాలు, బాల మాసయ్య, నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ అన్న జన బంధువు నీవన్న"పాట ఘనంగా ఆవిష్కరణ

## ప్రజా సేవకు అంకితమైన నాయకుడిపై స్ఫూర్తిదాయక గీతం




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకుడు, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పరమైన విశిష్టతను పురస్కరించుకుని రూపొందించిన "యలమంచి ఉదయ్ కిరణ్ అన్న జన బంధువు నీవన్న%ొ%పాట ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాటను విడుదల చేశారు. హన్మకొండకు చెందిన ప్రముఖ రచయిత శ్రీకాంత్ రచించిన ఈ గీతం, యువతకు స్ఫూర్తినిచ్చేలా, నాయకత్వ లక్షణాలను ఆవిష్కరించేలా రూపొందింది.యలమంచి ఉదయ్ కిరణ్ విశేష సేవా కార్యక్రమాలు.సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు,జి హెచ్ ఎం సి కార్మికుల కు అన్నదాన కార్యక్రమాలు, ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ,మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు,యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ పేద విద్యార్థుల ఫీజు సహాయం, గ్రేస్ ఆర్ఫనేజ్ వారికి అన్నదాన కార్యక్రమంరాజకీయ కార్యకలాపాల్లో చురుకైన పాల్గొనడం:కాంగ్రెస్ పార్టీకి అంకితమైన కార్యకర్తగా, ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విశేష బాధ్యతను తీసుకున్నారు.గణతంత్ర వేడుకలు, రైతు రుణ మాఫీ వార్షికోత్సవాలు,రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు,డివిజన్ కార్యకర్తల పుట్టినరోజుల సన్మానాలు,రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యక్ష చర్యలు,వినాయక మండపాల సందర్శనలు, దేవాలయ కార్యక్రమాలు, అన్నదానాలుపాట విడుదల సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ:యలమంచి ఉదయ్ కిరణ్ యువతకు ఆదర్శంగా నిలిచే నాయకుడని, సమాజానికి సేవ చేసే లక్ష్యంతో ముందుకుసాగుతున్న వ్యక్తిత్వమున్న నాయకుడిగా ప్రశంసించారు. ఆయన నాయకత్వం స్ఫూర్తిగా, సామాజిక సేవల పరంగా మార్గదర్శిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:యలమంచి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టీమ్ యలమంచి సభ్యులు, నియోజకవర్గ ప్రముఖ నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి ,కృష్ణ గౌడ్,సాజిద్ , మియాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్,విజయ్ ముదిరాజ్ , వినోద్, శ్రీకాంత్ ,మధు,ప్రణీత్,ధర్మ,సింహాచలం, గురువులు,సుబ్బరాయుడు, వెంకటేశ్వ రావు,బాల మురళి, శ్రీనివాస్ ,వీరభద్రరావు , వీజేఆర్ సుబ్బారెడ్డి, డి రమణ, నాగరాజు, నాయుడు, సుబ్బారెడ్డి, పవన్, వంశీ, ప్రవీణ్, చారి, సాయి,వినోద్, అభిరామ్,శ్రీకాంత్ చౌదరి, కృష్ణ రెడ్డి, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు..సహా పలువురు కార్యకర్తలు మరియు యువత భారీగా హాజరయ్యారు.

## కుల మత రహిత భారత సమాజం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ఏప్రిల్ 14:- (వార్త మిర్రర్)భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్ లు సోమవారం పాల్గొని నివాళులర్పించారు. మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో వారి జయంతి వేడుకల్లో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరన్నారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు.అంటరానితనంపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జీవన శైలిలో మార్పులు రావాలి భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే ఆయుధమని బోధించిన మహనీయులన్నా రు. అంబేద్కర్ కేవలం ఒక జాతి,



ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదు భారత జాతి సంపద, వారు దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి ప్రతీ ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14.... రాష్ట్ర అధ్యక్షుడు జంపాల రాజేష్ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వేడుకలు నిర్వహించారు.గందమల్ల వినోద్ రావు,ములుగల్ల గురప్ప,కొమనబోయిన సైదులు యాదవ్, యెల్ల భూషన్, జంపాల రాంబాబు, గండిమల్ల వెంకట్, తిమ్మనగరం వెంకట్, సతీష్ మురహరి, వీరమల్లు యాదవ్, అమృతం కళ్యాణ్, గణేష్ యాదవ్, సాయి సమ్మర్, చెగోని విజయ్, బాలు, బచ్చన్న, శేఖర్, కార్తీక్, శివ, మహేష్, నరేష్, సందీప్, ముత్యం, విక్రమ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఎర్ర నాగు... కూరెల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14... టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత ఎర్ర నాగు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరెల్లి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో లాలాపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఎర్ర శ్యాం కుమార్, సాయికుమార్, రాజు, మధు బాబు, మహేందర్, మహిళా నాయకుర్లు స్టాలిన్, పద్మ, గాయత్రి, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

మిర్యాలగూడ 14 ఏప్రిల్:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వృద్ధ ఆశ్రయం సందర్శించి వృద్ధులతో ముచ్చటించి సమస్యలను తెలుసుకొని వారిని ఓదార్చి వారికి పండ్లు, పలహారాలు, దాహం తీర్చడానికి మట్టి కుండలను ఆశ్రయానికి బహుకరించారు. బహుకరించిన కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇరాపురి రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా బహుజనముక్తి పార్టీ ముఖ్య శ్రేణులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు పూల మాలలతో నివాళులర్పించి గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా ఆయన సిద్ధాంతాలను,ఆశయాలను కూడా తూచా తప్పకుండా అమలు చేసినప్పుడే ఆయనకు సమర్పించే నిజమైన నివాళులన్నారు. కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షులు చెన్నబోయిన వెంకట నరసమ్మ, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ మోహసిన్, గిరిజన నాయకులు సైదానాయక్, కిషన్ నాయక్, ఎకో నారాయణ, శిరీశాల లక్ష్మీనారాయణ, కడమంచి నరేందర్, వజ్రగిరి విజయ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన ఓయూ మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14.. ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, తన నివాసంలో అంబెడ్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు ఓయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొ. పప్పుల.లక్ష్మీ నారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు మహనీయులు అంబేద్కర్ ఎంతోమంది బడుగుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు శ్రీ పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్ లో గల సిద్దిక్ నగర్ లో నూతన%శీ%గా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు దేవాలయ లో రేణుక ఎల్లమ్మ, మరియు పోచమ్మ దేవతల విగ్రహల ప్రతీస్థాపన కార్యక్రమం దేవాలయ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణపతి పూజ, పుణ వదనం, ఋత్విక్ వరణం. అఖండ దీపస్థాపన, పంచగన్న ప్రాశనం, యాగశాల ప్రవేశం, అంకురారోపణ, నవగ్రహ, యోగిని, వాస్తు క్షేత్ర పాలక సర్వతోభద్ర మండలం ఆవాహణ పూజలు, అగ్ని ప్రతిష్ఠ ఆవాహిత దేవతా హెూమం రుద్ర పంచసూక్త మూలమంత్ర హెూమాలు, జలానివాసం, మంగళ హారతులు, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణము. నిర్వహించారు. ఆవాహిత దేవతా పూజ హెూమాలు, రుద్రహెూమము, పంచసూక్త హెూమము, మూలమంత్ర హెూమం. ధాన్యాధివాసం, పుష్పాదివాసం, శయ్యాదివాసం, మంగళ హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ.గావించారు. ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పని చేస్తుందని యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. రాబోయే రజతోత్సవ మహాసభలనువిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సభకు భువనగిరి మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పనులను ప్రజలకు వివరించాలని. కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీని పటిష్ట కు కృషి చేయాలని సూచించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# డా.బిఆర్ అంబేడ్కర్ కు ఘన నివాళులర్పించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్ 14: అంబేడ్కర్ అన్ని వర్గాల సక్షేమం కోసం కృషి చేసిన మహానీయులని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్లోని చింతల్ బస్తీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కిషన్ రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగ కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత 77 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రజల న కారంతో భారత రాజ్యాంగం అద్భుతంగా ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించి భారత రాజ్యాంగాన్ని తాకట్టుపెట్టి దేశాన్నిజైలుగా మార్చి అనేకమంది నాయకులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిందన్నారు. అంబేద్కర్ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా రోజుల తరబడి నిద్రాహారాలు మానుకోనీ దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ అయినను గౌరవించలేదని ఆరోపించారు. బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం లో రాజ్యాంగాన్ని ఎంతో గౌరవించి అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్య ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. రాజ రంగం వల్లే దేశంలో పేదవాడికి కూడా రాష్ట్రపతి, ప్రధాన మంత్రి అయ్యే అవకాశం లభించాయన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉంది ఆ దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, మాజీ మేయర్



బండకార్తీక చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్, రామువర్మ, వీరన్న, కొన్నె సంపత్, శ్రీనివాస్ చారి, యు. ముల్లేష్, శారదా మల్లేష్ తో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి గొడుగు పంపిణీ

దేవరకొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని బస్ డిపో ఎదురుగా చెప్పులు కుట్టే అంకురి పెద్ద వీరయ్య కు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గొడుగును అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్ముని జన్మదినం సందర్భంగా గొడుగును అందించామని తెలిపారు. కుల పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్మించలేము అంటూ కుల నిర్మూలలకై నడుము కట్టి నడిపించిన నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ చీదెళ్ళ వెంకటేశ్వర్లు వనం శ్రీనివాస్ గోవిందు కొండయ్య ఎస్. రాము చౌహాన్ లో ఉన్నారు.



## భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 14

భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని జాతీయ కార్యవర్గ సభ్యులు ముదిగంటి శ్రీధర్ రెడ్డి, విజయభాస్కర్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కేంద్రంలోని గీత గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసారం భూమరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నోముల నరసింహారెడ్డి, ముద్దం గంగారెడ్డి, భూస మల్లేష్, ఏలేటి రాజేశ్వర్, సహ కార్యదర్శులుగా చల్ల సురేందర్, గుర్రాల జలంధర్, మ్యాకల మహేష్, కార్యవర్గ సభ్యులుగా తిరుమల శంకర్, రాగిడి గంగాధర్, గడ్డ విజయకుమార్, కూసరి ప్రభాకర్, చిట్యాల లక్ష్మన్, ఆకుల గంగారెడ్డి, అల్లూరి అనిల్, ఏనుగు తిరుమల్, కప్పల అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ మూడు సంవత్సరాల పాటు పనిచేస్తుందని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ జోనల్ అధ్యక్షులు రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మా రెడ్డి, మిట్టపల్లి తిరుపతి రెడ్డి, అశోక్ రావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి లో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్ - మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్పోచంపల్లి మున్సిపాలిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ గారి ఆధ్వరంలో జయంతి ఉత్సవాల సందర్భంగా తడక వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి చేయడం అలాగే ఆయన ఆశయాలు సిద్ధాంతాలు పాటిస్తూ ముందు కెళ్తామని అలాగే మహనీయుల ఆశయాలను సాధిస్తానని మాట్లాడారు ఈ జయంతి ఉత్సవాలలో మండల మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు



## రాయికల్ మండలం లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మండలం లోని కిష్టంపేట, అల్లీపూర్, సింగరావుపేట, ఉప్పుమడిగ, అయోధ్య, రాయికల్ పట్టణం, ఇటిక్యాల, రామాజీపేట, భూపతిపూర్, కట్కాపూర్, తాట్లవాయ, కట్కాపూర్, కుమ్మరిపల్లి, మైతపూర్ లలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్న అంబేద్కర్ భారత దేశ నవనిర్మాణానికి అవసరమైన అమూల్యమైన ప్రపంచంలో మేటి అయిన రాజ్యాంగాన్ని దేశానికి అందించారని, అలాగే సమ సమాజ స్థాపనకు కృషి చేశారని, వారి జీవితం నేటి యువతకు ఆదర్శమని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.

## శాంతినగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగి తుమ్మ గళ్ళ వీరబాబు, తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇరుగు జగదీష్, అద్లూరి జ్ఞానేశ్వర్, ఫిలిం ఆర్టిస్ట్ లాలాపేట్ సాయి, ఎర్ర నాగు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## దళితుడి ఇంట్లో సన్నబియ్యం- సహపంక్తి భోజనం

## సమసమాజ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం: కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 ...

పేదోడు కూడా కడుపునిండా అన్నం తినేలా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ తుక్కుగూడ మున్సిపాలిటీ మంకాల్ గ్రామంలో దళిత నాయకుడు కప్పల రాజు ఇంట్లో లక్ష్మారెడ్డి సన్నబియ్యం- సహపంక్తి భోజనం చేశారు. సమసమాజం నిర్మాణం- సమాన విద్య- సామాజిక న్యాయం అంబేద్కర్ గారి ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచనతోనే సన్నబియ్యం పేదోడికి అందుతుందన్నారు కేవల్ఆర్. గత పదేళ్లల్లో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు... ఏడాదిలోనే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుంటే విమర్శలు చేయటం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే ఆయా ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు ఇవాల్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు రాజు ఇంట్లో సహపంక్తి భోజనం చేయటం సంతోషమన్నారు అంతకు ముందు మంకాల్ చౌరస్తాలో కిచ్చెన్న సహా కాంగ్రెస్ నేతలు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమునిగల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నేరేడు గొమ్ము ఏప్రిల్ 14 వార్త మిర్రర్ :

నేరేడు గొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామంలో జై భీమ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అధ్యక్షులు పుట్టపాక రామస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క చరిత్రని రాజ్యాంగం యొక్క ఫలితాలను ఓటు హక్కుల గురించి అదేవిధంగా రాజ్యాంగ ఫలాలు గురించి ఆయన వివరించడం జరిగింది , అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని వివరించారు, అదేవిధంగా చదివే ముఖ్య ఆయుధం కాబట్టి చదువుకుంటే మరి ఏదైనా చేయగలుగుతామని యువతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ సెక్రెటరీ మహిళా సంఘాల ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ ఆఫీసర్ గ్రామ పెద్దలు అదేవిధంగా యువకులు మరియు సంక్షేమ సంఘ సభ్యులు అయినా ఆడెపు సురేష్, మరియు నకరికంటి ప్రేమయ్యా, బరిగల విష్ణు ఆడెపు వెంకటయ్య, పేర్వాల ఆంజనేయులు, ఆడెపు ఆదం దయపతి నాగేష్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14... శాంతినగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, ఉత్సవ కమిటీ నాయకులు గడ్డం గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, అసోసియేషన్ నాయకులు మహేందర్, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మాజీ, కాంగ్రెస్ పార్టీ మాజీ సికింద్రాబాద్ యూత్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ యూత్ అధ్యక్షుడు అనిరుద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫిరోజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవి, శైలేందర్ శేఖర్, సుభాష్, సునీల్, మనయ, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాబి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

కల్వకుర్తి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతరత్న, రాజ్యాంగ ప్రధాత, ప్రపంచ మేధావిడా"బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణ బిజెపి నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తదనంతరం పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా తరలి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,మాజీ అధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, బీసీ మోర్చా పాలకూర రవిగౌడ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు నాప శివ, వాకిటి శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.




## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో విజయవంతంగా 2K సైక్లోథాన్..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14 ....పర్యావరణ స్పృహ, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచ భూమి దినోత్సవ సందర్భంగా బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో 2%ఖ% సైక్లోథాన్ ఘనంగా జరిగింది. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా (ఏప్రిల్ 22) స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య, మల్కా పల్లవి, డైరెక్టర్ సుశీల్ కుమార్ నాయకత్వంలో 2 సైక్లోథాన్ను జరిగింది.భవిష్యత్ తరాలకు భూమి స్వచ్ఛతను పెంపొందించడానికి విద్యార్థుల నేతృత్వంలోని ప్రపంచ ఉద్యమం అయిన గ్లో పీస్ ప్రాజెక్ట్ ను స్కూల్ యాజమాన్యం ప్రోత్సహిస్తోందన్నారు.'గ్రీన్ ఎర్త్ – పీస్ఫుల్ వరల్డ్' పై స్కూల్ బలమైన నమ్మకాన్ని సైక్లోథాన్ ప్రతిబింబిస్తుంది. ప్రిన్సిపాల్ అనురాధ హృదయపూర్వక స్వాగతంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, శాంతి గురించి అవగాహన కల్పించడం హైలైట్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా సైక్లింగ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ శాంతిని సమర్థించే నినాదాలతో కూడిన ప్లకార్డులను పట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కబడ్డీ ఆటగాడు ప్రేమ్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పాఠ్యాంశాల్లో క్రీడలను సమగ్రపరిచే ప్రాముఖ్యతపై ఆయన ప్రసంగించారు. సైకిల్ హబ్, సైకిల్ వరల్డ్ యజమానులు సురేష్, కామేశ్వరి, తాన్సి హాస్పిటాలిటీ సర్వీసెస్ యజమాని విజయ్ కుమార్ కు యాజమాన్యం కృత్ఞతలు తెలిపింది.



## తెలంగాణ ఉద్యమ కెరటం

## తిరందాస్ యాదగిరి నేత జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 ...

తెలంగాణ ప్రభుత్వం ఇండస్ట్రీస్ అసిస్టెంట్ సెక్రటరీ, సచివాలయం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు,తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ కెరటం తిరందాస్ యాదగిరి నేత జన్మదిన వేడుకలు.చిత్ర లే అవుట్, ఎల్ బి నగర్ రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రక్కన ఉన్న అనాధ విద్యార్థుల ఆశ్రమం లో మార్గం రాజేష్ ఆధ్వర్యంలో అనాధ విద్యార్థుల సమక్షంలో,కుటుంబ సభ్యులు, పద్మశాలి కుల బాంధవుల మధ్య ఘనంగా నిర్వహిచారు ఈ పుట్టినరోజు వేడుకల్లో రంగారెడ్డి జిల్లా పద్మశాలి అధ్యక్షులు బొమ్మ రఘురామ్ నేత,అవ్వారు వేణు కుమార్ నేత మాజీ ఎంపీటీసీ కొండాపూర్ (చండూర్), చెరుకు స్వామి ఎల్ బి నగర్ సహకార %ఉ% కార్మిక సంఘం, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుల తో కలిసి ఘనంగా జరుపుకోవడం, విద్యార్థుల కు భోజనం సదుపాయం కల్పించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది...



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం: నవారు మల్లారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 ... భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ 134వ జయంతి సందర్బంగా అల్మాస్ గూడ గ్రామ పరిధి వైస్సార్ పార్క్ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా సంఘ సంస్కర్త గా, భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వారి దేశ సేవలు మరువలేనివి వారి జయంతి స్మరించుకుంటూ వారు వేసిన బాటలో వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## గోన బోయినపల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

డిండి ఏప్రిల్ 14 వార్త మిర్రర్ :: డిండి మండలం గోన బోయినపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతి నాయక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు సమానత్వం కోసమే ఆయన చేసిన పోరాటం ఇప్పటికి ప్రపంచ స్థాయి లో కోట్లాదిమందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి ని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గోన బోయినపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ వరి మల్ల మల్లేష్ గాడిగ నాగరాజు పులిజాల శ్రీనివాసు వరికుప్పల రవి తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

మిర్యాలగూడ ఏప్రిల్ 14:-( వార్త మిర్రర్): మిర్యాలగూడ మండలం, పట్టణంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, కృష్ణయ్య ఎస్కె అబ్బాస్, ఉమెర్ బేగం, డిఎస్ఓ లస్కర్, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, హిమబిందు, జెఎలు ఎస్కే.మౌలానా, తహసిన్, శ్రావణి, ఆర్ఎ అమీరుద్దిన్, అంజి , వినోద్, పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, క్వాలిటీ కంట్రోల్ డిఇఇ లింగయ్య, ఎస్ఎ.పాషా, టైపిస్ట్ ఫిరోజ్, చారి, క్రాంతిలు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్, ఆర్ఐ రామక్రిష్ణ, సత్యనారాయణలు, మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెచ్ఎ ఎండీ.జాఫర్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐసిడిఎస్ అర్బన్, దామరచర్ల ప్రాజెక్టు కార్యాలయాల్లో పీఓలు ఆర్.మమత, ఎన్.చంద్రకళ తదితరులు నివాళులర్పించారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ పాలన జరిగింది: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



మిర్యాలగూడ ఏప్రిల్ 14:- (వార్త మిర్రర్) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల వారి విగ్రహానికి, రైతుబజార్ వద్ద విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయములో వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను గుర్తుచేసి స్మరించుకున్నారు. దళిత బహుజన సబ్బండ కులాలను అన్ని రంగాల్లో అగ్రకులాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే అంబేద్కర్ ఆశయాలను గడచిన పదేండ్ల కేసీఆర్ ప్రగతి పాలన నిజం చేసి చూపించారన్నారు. కార్యక్రమములో అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మోహసిన్ అలీ, ఎండి.మక్దూమ్ పాషా, ఎండి.షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చౌగాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, తీరాందాసు విష్ణు, శంకర్ నాయక్, దళిత ఐక్య వేధిక వసుకుల మట్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం, పోలెపాక సురేందర్, దైద కిరణ్ కుమార్, దైద శరత్ కుమార్, దైద శ్రీకాంత్, కేసరపు శంకర్, కత్తుల అవినాష్, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి శంకర్, దైద పవన్, ధైద వెంకటేష్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, రేగుడి ప్రతాప్, దైద సైదులు, మొండికత్తి లింగయ్య, నల్లగంతుల నాగభూషణం, శిరసనగండ్ల ఈశ్వరచారి, మండలోజు సైదాచారి, నాంపల్లి యేసు, లక్ష్మారెడ్డి, పగడాల శేఖర్, మహేష్, మురళి, మహిళలు,యువకులున్నారు.

## మిర్యాలగూడలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



మిర్యాలగూడ 14 ఏప్రిల్:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలో మహానీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వృద్ధ ఆశ్రయం సందర్శించి వృద్ధులతో ముచ్చటించి సమస్యలను తెలుసుకొని వారిని ఓదార్చి వారికి పండ్లు, పలహారాలు, దాహం తీర్చడానికి మట్టి కుండలను ఆశ్రయానికి బహుకరించారు. బహుకరించిన కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇరాపురి రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షులు చెన్నబోయిన వెంకట నరసమ్మ, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ మోహసిన్, గిరిజన నాయకులు సైదానాయక్, కిషన్ నాయక్, ఎకో నారాయణ, శిరీశాల లక్ష్మీనారాయణ, కడమంచి నరేందర్, వజ్రగిరి విజయ్ పాల్గొన్నారు.



## బీపీఎల్ 7 మైసయ్య టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం నిర్వహణ

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 : బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బాలాపూర్‌లో నిర్వహించిన బీపీఎల్ 7 - మైసయ్య టోర్నమెంట్ క్రికెట్ బహుమతుల ప్రధానోత్సవంలో లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ టోర్నమెంట్‌ను మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలో, మైసయ్య పేరు మీదగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు అద్భుతమైన మార్గం. ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఉత్సాహాన్ని, సామూహిక స్ఫూర్తిని పెంపొందిస్తాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ , ఒంగేటి లక్ష్మి లక్ష్మారెడ్డి చిగురింత పెద్ద నరసింహారెడ్డి రఘునందన్ చారి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన. సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 14 మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులు. వారి పేరు చిరస్థాయిగా నిలిపేందుకు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్‌కు ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారు. ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. కానీ, నేటి ప్రభుత్వం గేట్లు మూసి ప్రజలకు దర్శనాన్ని నిరాకరించింది. నిన్న ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించగానే గేట్లు తెరచడం జరిగింది. ఇది అత్యంత దురదృష్టకరం. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పనిచేయాలని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను," అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల బీరప్ప, అరకల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, దీప్లాల్ చౌహాన్ రామిడి రామిరెడ్డి,, మదారి రమేష్, విజయ్ , జోజి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి పలువురు నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





## దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపాటాలకు పాలాభిషేకం

దేవరకొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎస్సి వర్గీకరణ చేసి జిఓ జారిచేసినందుకు కృతజ్ఞతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే లినేనావత్ బాలు నాయక్ చిత్రపాఠాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కై దళితులు ఎన్నో ఏండ్ల పోరాటం నేడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏబిసిడి వర్గీకరణ కళ నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నేతలు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

దేవరకొండ ఏప్రిల్ 14 వార్త మిర్రర్ : భారత స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ అంబేద్కర్ అని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం బస్టాండ్ వద్ద విగ్రహానికి లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ గొప్ప విషయం అని తెలిపారు రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ ప్రపంచ దేశాలకు సైతం మన ప్రజాస్వామ్యం రాజ్యాంగం కీర్తింపబడుతుందని తెలిపారు అపర మేధావి జ్ఞాని న్యాయ కోవిదులు అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, నీల బుచ్చయ్య, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, వనం శ్రీనివాసులు, ఎస్ . రాము చౌహాన్, గోవిందు కొండయ్య ,కుంచకూరి లక్ష్మణ్, నీల రవికుమార్, కొండూరు ఆంజనేయులు, కర్నాటి గోవర్ధన్ ,సముద్రాల ఆనంద్, దినేష్ ,తదితరులు పాల్గొన్నారు.




## డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం ::: డి.బి.ఎస్.ఏ, ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు.

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14 ....రాజ్యాంగ నిర్మాత డా.బాబసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో దళిత బహుజన స్టూడెంట్ అసోసియేషన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇఫ్లూ యూనివర్సిటీ ప్రొఫెసర్ పంతకాల శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్, మాట్లాడుతూ... బాబాసాహెబ్ వారసత్వాన్ని కొనసాగించడం అంటే ఓటు చైతన్యం చేయడం తద్వారా రాజ్యాధికారాన్ని సాధించడం అని చెప్పారు. విద్యార్థి సంఘాల నాయకులు ఎం.ఎస్.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ ,టి.ఎస్.పి.జాక్ వ్యవస్థాపక అధ్యక్షుడు వలిగొండ నర్సింహ,డి.బి.ఎస్.ఏ స్టేట్ స్పోక్స్ పర్సన్ కాసర్ల మధుసూదన్, ఎం.ఎస్.ఎఫ్ జాతీయ కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ రాష్ట్ర నాయకులు వీరపాకుల పరశురాం, ఎస్.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలి పాక నవీన్, ఎస్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య,టి.పి.సి.సి లీగల్ సేల్ కన్వీనర్ రవితేజ గౌడ్,డి.బి.ఎస్.ఏ వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ చిన్నా, ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,ఆదివాసీ విద్యార్థి సంగం ఆన్సర్, డి.బి.ఎస్.ఏ నాయకులు కాటూరి సురేష్ , శ్యామ్, మహిపాల్, సైదులు,ప్రభు,జే.వీ.ఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, మరియు సందీప్ కుమార్,నరేష్,రాము,అనిల్, హరికాంత్, పవన్,సదానంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## టిడిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 134వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 14.... తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరమ్ టిడిఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ 134వ జయంతిని అతిపెద్ద అంబేద్కర్ ఫోటో కేక్ కట్ చేసి, ఘనంగా పూలమాలతో సత్కరించి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఫోరం కార్యదర్శి కరణ్, సిఐటియు నాయకులు మహేందర్, టిడిఎస్ఎఫ్ జాయింట్ సెక్రెటరీ కోట ప్రభాకర్, ట్రెజరీ కుమ్మరి అనిల్ కుమార్, గోపాల్, శ్రావణ్ నాయక్, ధనుంజయ్, వెంకట్ నాయక్ వివిధ విద్యార్థి సంఘాలు భారీ ఎత్తులో పాల్గొన్నారు.